GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA


# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 297 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : జూన్-18-2024 | పేజీలు : 3

## తెలంగాణలో 28 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ




**టీ మీడియా, జూన్ 17, హైదరాబాద్:**

తెలంగాణలో 28 మంది మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల ఎస్పీగా అశోక్‌కుమార్, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. జోగులాంబ గద్వాల ఎస్పీగా టీ శ్రీనివాస్‌రావు, అవినీతి నిరోధకశాఖ జాయింట్ డైరెక్టర్‌గా రుతురాజ్‌ను నియమించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, బాలానగర్ డీసీపీగా కే సురేశ్‌కుమార్, మహబూబ్‌నగర్ ఎస్పీగా ధరావత్ జానకి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, శంషాబాద్ డీసీపీగా బీ రాజేశ్, మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్ కోటిరెడ్డిని నియమించింది. వికారాబాద్ ఎస్పీగా కే నారాయణరెడ్డి, నల్గొండ ఎస్పీగా శరద్ చంద్రపవార్, రైల్వేస్ ఎస్పీగా చందనాదీప్తి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమాను నియమించింది. యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా సాయి చైతన్య, హైదరాబాద్ నార్త్‌జోన్ డీసీపీగా సాధన రష్మి పెరుమాళ్, డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని, మంచిర్యాల డీసీపీగా ఏ భాస్కర్, జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా జీ రాజమహేంద్ర నాయక్‌ను నియమించింది. ఎల్ సుబ్బారాయుడిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.




## ఘోర రైలు ప్రమాదం

- కాంచనజంగ్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు
- 8 మంది మృతి, 60 మంది వరకు గాయలు
- మృతుల కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం
- రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**టీ మీడియా, జూన్ 17,కోల్‌కతా:**

ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు పెరిగిపోయాయి. ఒకే పట్టాలపై రెండు రైళ్లు రావడం, సిగ్నల్స్‌లో సమస్య తలెత్తడం తదితర కారణాల వల్ల రైలు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రైలు ప్రమాదాల్లో ఎంతో మంది మృతి చెందుతున్నారు. తాజాగా కోల్‌కతాలో ఓ రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సీల్దా నుంచి వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైంది. రెండు బోగీలు పట్టాలు తప్పి బోల్తా పడ్డాయి. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలైనట్లు సమాచారం. న్యూ జల్పాయిగురి స్టేషన్ నుండి బయలుదేరిన కొద్దిసేపటికే ఒక గూడ్స్ రైలు రైలు కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ప్రారంభంలో సీల్దా-బౌండ్ కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ న్యూ జల్‌పైగురి స్టేషన్ నుండి బయలుదేరింది. రైలు రంగపాణి ప్రాంతానికి చేరుకోగానే ఎదురుగా సరుకు గూడ్స్ రైలును ఢీకొనడంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన రెండు కోచ్‌లు బోల్తాపడ్డాయి. రెండు కోచ్‌లు పట్టాలు తప్పాయి. అయితే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందగా,60 మంది వరకు గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికితరలించారు. అప్పటికే రైల్వే అధికారులు, ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తొలుత స్థానికులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ఘటన ఎలా జరిగిందనేది ఇప్పుడు విచారణలో తేలాల్సి ఉంది. అయితే సిగ్నలింగ్ సమస్యతో గూడ్స్ రైలు అదే లైన్‌లో కదిలినట్లు ప్రాథమికంగా తెలిసింది. ఇదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు అధికారులు. ఈ ప్రమాదంపై కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ. 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన బాధితులకు రూ. 50 వేలు పరిహారం నష్టపరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.


**రైల్వేలను గాలికొదిలేసిన మోదీ సర్కార్ : మమతా బెనర్జీ**

తాను రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో రెండు, మూడు రైలు ప్రమాదాలు చూసిన తర్వాత రైళ్లు ఢీకొనడాన్ని నివారించే డివైజ్‌ను రూపొందించి ప్రవేశపెట్టామని, ఆపై రైళ్లు ఢీకొనే ఘటనలు నిలిచిపోయాయని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. రైల్వేల్లో ఇప్పుడు ఏం జరుగుతున్నదో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని, రైల్వే మంత్రిత్వ శాఖలో సమస్యలు చుట్టుముట్టాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వేలను మోదీ సర్కార్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాద ఘటనా స్థలాన్ని మమతా బెనర్జీ సందర్శించారు. సహాయక చర్యలను పర్యవేక్షించిన అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తనకు రైల్వేల గురించి క్షుణ్ణంగా తెలుసని అన్నారు. తన సమయంలోనే మెట్రో రైళ్లు, నూతన రైల్వే స్టేషన్లు వచ్చాయని గుర్తుచేశారు. తన హయాంలో రైల్వేల అభివృద్ధికి తగినన్ని నిధులు సమకూర్చానని పేర్కొన్నారు. రైల్వే బడ్జెట్‌ను తొలగించారని, రైల్వేలకు సరైన నిధులు కేటాయించడం లేదని దుయ్యబట్టారు. వందే భారత్ ట్రైన్ల గురించి ప్రచారంతో ఊదరగొట్టడం మినహా రైల్వేల అభివృద్ధికి

మిగతా 3 లో







# టీటీడీలో కళ్యాణ మండపాల కుంభకోణం


## ధర్మ ప్రచార పరిషత్ లోనూ అవినీతి

- 5ఏళ్ళలో రూ.500 కోట్లు వరకు స్వాహా
- సాంప్రదాయం,నిబంధన లకు పాతర

**టీ మీడియా, జూన్ 17, ప్రత్యేక ప్రతినిధి :**

ప్రపంచం లోని అతి పెద్ద ఆధ్యాత్మిక కేంద్రం, హిందువుల ఆరాధ్య దైవం అయిన తిరుమల తిరుపతి దేవస్థానం లోని పలు విభాగాల్లో వైసీపీ పాలనలో భారీ అవినీతి జరినట్లు టీ మీడియా బృంధం పరిశీలనలో వెల్లడైంది. అధికారులతో పాటు, అప్పటి ప్రభుత్వం లోని అనధికార ప్రముఖులు ఈ అక్రమాల్లో కీలక పాత్ర వహించినట్లు సమాచారం. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ని టీటీడి కళ్యాణ మండపాలు అద్దె పేరుతో చేసిన గలీజు వ్యవహారం తో పాటుగా, ధర్మ ప్రచార పరిషత్ విభాగం లొ 2019 నుండి 2024 వరకు సుమారు రు 500ల కోట్లు రూపాయలు కేవలం పై రెండు విభాగా లలో అవినీతి అనేది తెలుస్తోంది. నిబంధనలు తుంగలో తొక్కి ప్రధాన కుడళ్ళలో ఉన్న కళ్యాణ మండపాలను ఆన్లైన్ లొ కాకుండ ఆఫ్ లైన్ లొ అది కూడా వాణిజ్య ప్రదర్శన లకు నెలల తరబడి కిరాయిలకు ఇచ్చి స్వాహా చేసారు. మరికొన్ని కళ్యాణ మండపాలను అసాంఘీక కార్యకలాపాలకు, పేకాట కేంద్రాలుగా మార్చారు. అక్కడ పారిశుధ్యం, అక్కడి విగ్రహాలకు నిత్య, నైవేద్యాలు,పారి శుద్యం అనే పేరుతో టీటీడి నుండి నిధులు స్వాహా చేసారు. దేశ వ్యాప్తంగా ఈ కుంభ కోణం జరిగిందనేది తెలుస్తోంది. వేల కోట్లు స్వాహా చేశారనేది సమాచారం.

రెండు తెలుగు రాష్ట్రా లలోని 40 ఉమ్మడి జిల్లా లలో టీటీడి కళ్యాణ మండపాలు ఉన్నాయి. వీటి రోజు వారి కిరాయి రూ.10,000లు లోపు ఉంటుంది. ప్రైవేట్ తో పోలిస్తే అత్యంత తక్కువ. కేవలం శుభ,ఆధ్యాత్మిక కార్యక్రమం లకు అధి కూడా వరుసగా మూడు రోజులు కు మించి ఇవ్వరు. పెళ్లి, భారసాల, అన్న ప్రాసన తో పాటు భజనలు కు హిందూ మతం వారికి నిబంధనలకు లోబడి ఇస్తారు. తెలంగాణ లోని సూర్య పెట జిల్లా కోదాడ, ఖమ్మం జిల్ల కేంద్రం లోనిది ఉదయం 6 గంటల నుండి సాయింత్రం 6 గంటల వరకు, మిగిలిన వాటి లొ సాయిత్రం 4 గంటల వరకు మాత్రమే కార్యక్రమాలకు అనుమతి ఉంది. ఆన్లైన్ లొ బుక్ చేసుకో వాలి. ఆన్లైన్ లొ డబ్బులు చెల్లింపులు చెయ్యాలి. ధర్మ ప్రచార కార్యక్రమాల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఒక కార్యాలయం, టీటీడి శాశ్వత సిబ్బంది ని నియమించారు. రోజువారి టీటీడి కి చెందిన కార్యక్రమాలు హిందూ ధర్మ ప్రచారం గ్రామాల్లో నిర్వహించడం చెయ్యాలి. రెండు చోట్ల విగ్రహాలు, తెల్లవారు జామున వెంకటేశ్వర సుప్రభాతం ప్రసారం చెయ్యాలి. ఇందు కు అవసరం అయిన సిబ్బంది, ఖర్చులకు ప్రత్యేక బడ్జెట్ కూడా టీటీడి ఇస్తుంది. ఆధ్యాత్మికత తప్ప మరో సంగీతం వినపడకూడదు. డిజె లు,పాన్ మసాలా, మాంసాహారం కూడా నిషేధం





### ఇలా జరిగింది

ఖమ్మం లాంటి చోట బస్టాండ్ ఎదురు గ.వానిజ్య ప్రాంతంలో విశాలంగా మంచి పార్కింగ్ (100వరకు కార్లు పార్కింగ్ అవకాశం )ఉన్న ప్రాంతంలో టీటీడి కళ్యాణ మండపం ఉంది. గడిచిన 60 నెలల్లో సుమారు 50 నెలలు ఆఫ్ లైన్ ద్వారా అక్రమంగా ప్రైవేట్ వాణిజ్య ప్రదర్శన లకు (స్థాల్స్ కోసం ) లీజులకు ఇచ్చారు. ఆన్ లైన్ లొ మాత్రం ఖాళీ బుకింగ్ అవకాశం కనిపించడం. ఎవరైనా బుక్ చేస్తే అండర్ మేయింటనేన్స్ అని ఆన్లైన్ లొ రిజెక్ట్ చెయ్యడం చేసారు. రోజుకు అధికారి క లీజు (12గంటలకు )ఉండగా 24గంటలకు రూ.80 వేల నుండి లక్ష కు ఆఫ్ లైన్ లొ వసూలు చేసినట్లు సమాచారం. నెలకు సుమారు రు 20లక్షలు చొప్పున రు. 10 కోట్లు వరకు ఖమ్మం కళ్యాణ మండపం ద్వార స్వాహా చేసారనేది తెలుస్తోంది. రెండు రాష్ట్రాలలొ పరిస్థితి అంచన వెయ్యాలి. ఇవే కాక ఇక్కడ అసలు ఉద్యోగులు లేరు. అంత బినామీలు కళ్యాణ వేదిక పైన ఉన్న వెంకటేశ్వరు ని ఫోటో కి కనీసం దండ వెయ్యరు. విగ్రహాలు బీరువాలో పెట్టారు. పారిశు ధ్యము కాంట్రాక్టు కు ఇచ్చారు. ఆయనే మండపం కు బాస్,సుప్రభాతం బదులుగా డిజె సౌండ్,వెస్ట్రన్ మ్యూజిక్ లు నిత్యకృత్యం. సిసి కెమరాలు అనేవి లేవు. రికార్డు ల్లో మాత్రం అంత టీటీడి నిబంధనలకు లోబడి జరుగుతుంది. ఖమ్మం నేలకొండపల్లి లోని టీటీడి కళ్యాణ మండపం కు ప్రైవేట్ వ్యక్తి అది కూడా వృద్దుడు వాచ్ మెన్. ప్రహరి, మెయిన్ గెట్ కూలిపోయాయి. ప్రధాన ద్వారం వద్ద ఉన్న భక్త రామదాసు విగ్రహం దుండగుల దాడికి గురి అయింది. ఇక్కడ ఉండాల్సిన టీటీడి ఉద్యోగులు విధుల్లో ఉన్నట్లుగా రికార్డుల్లో చూపి తిరుపతి లొ సొంత వ్యాపారం లొ ఉన్నట్లుగా తెలిసింది.

### ధర్మం లేని ప్రచారం :

టీటీడి లోని మరో ప్రధాన విభాగం అయిన ధర్మ ప్రచార పరిషత్ అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా మారింది. కార్యక్రమాలు చేయకుండా చేసినట్లు నివేదికలు తయారు చేసి కోట్లు రూపాయలు స్వాహా చేస్తున్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు గ్రామాల్లో ప్రచారం నిర్వహణ కోసం ప్రైవేట్ వ్యక్తులను వేతనాలు ఇచ్చి పెట్టుకోవచ్చు. వీరు చూపుతున్న వివరాలు క్షేత్ర స్థాయి పరిశీలించిన టీ మీడియా బృందం కు ఆశ్చర్య గోలిపే విషయాలు తెలిసాయి. వీరు కార్యక్రమం నిర్వహించామన్న మారు మూల గ్రామం లొ 90శాతం మంది హిందూ యేతరులు, పాల్గొన్నారని రికార్డుల్లో చూపిన వారి లొ 80శాతం మంది ఇతర మతస్థులు. హిందు ధర్మ ప్రచారం చేసారు. పారితోషికం ఇచ్చాం అన్న (పొందిన )వ్యక్తి 10 వ తరగతి విద్యార్థి కావడం గమనర్హం. ఖమ్మం నగరం లోని వీరి కార్యాలయం కు అన్ని తానే అయి వ్యవహరిస్తోంది. అదే ఆఫీస్ ఎదురు గ అరటి పళ్ళు అమ్ముకునే మహిళ. ఆమె అక్కడ రోడ్డు పై పగలు అరటి పళ్ళు అమ్ముకుంటున్నందుకు స్విపర్,వాచ్ మెన్ డ్యూటీ లు చేస్తోంది అనేది తెలిసింది.

(మరికొన్ని వివరాలు మరో కధనంలో)

## దేశవ్యాప్తంగా బక్రీద్ వేడుకలు

- ప్రధాని మోడి శుభాకాంక్షలు

**టీ మీడియా, జూన్ 17, ఢిల్లీ:**

బక్రీద్ పండుగ వేళ దేశ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేస్తున్నారు. దేశంలోని అన్ని మసీదులు ముస్లిం సోదరులతో నిండిపోయి కళకళలాడుతున్నాయి. ప్రార్థనలు చేస్తూ అభినందనలు తెలుపుకుంటూ ముస్లింలు సంబరాలు చేసుకుంటున్నారు. ఢిల్లీలోని జామా మసీదు వద్దకు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలివచ్చారు. ఈద్‌గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీలంపూర్ ఉమర్ మసీదు, ఫతేపురి మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. ఇక హైదరాబాద్‌లో కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మక్కా మసీదుకు తరలివచ్చి ప్రార్థనలు చేస్తున్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలకు ప్రధాని నరేంద్రమోడి, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రధాని మోడి...మాజీ రాష్ట్రపతి శుభాకాంక్షలు**

బక్రీద్ పండుగ మానవాళి మంచి కోసం కృషి చేయడానికి మనలో స్ఫూర్తిని మరింతగా పెంచుతుందని ప్రధాని మోడి ట్వీట్ చేశారు. బక్రీద్ పండుగ త్యాగం, సేవకు చిహ్నంగా నిలుస్తుందని, సేవకు మనల్ని మనం అంకితం చేసుకుని దేశ శ్రేయస్సు, సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.

**ఖుర్బీనా పండుగ**

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రత్యేమైంది. ఈ పండుగను 'ఖుర్బీనా పండుగ' లేదా 'ఈద్ అల్ అధా' అని కూడా పిలుస్తారు. రంజాన్ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటి. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ జరుపుకుంటున్నారు. యెమెన్, కెన్యా, ఈజిప్ట్, లిబియా, ఆఫ్ఘానిస్తాన్ దేశాల్లో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. గత రెండేళ్లుగా కరోనా ఆంక్షల నడుమ గడిపిన ప్రజలు ఇప్పుడు సామూహిక ప్రార్థనలు, వేడుకలు జరుపుకోవడం వారికి ఆనందాన్నిచ్చింది.



## అత్యవసరం అయితే తప్పా బయటికి రావొద్దు: మంత్రి పొన్నం

**టీ మీడియా, జూన్ 17,హైదరాబాద్ :**


'అవసరమైతేనే బయటకు వెళ్లండని హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచనలు చేశారు. నగరంలోని భారీ వర్షం కురుస్తోందని అన్నారు. మాదాపూర్, గచ్చిబౌలి, దుర్గం చెరువు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, బేగంపేట్‌తో పాటు పలు చోట్ల వాన కురుస్తోందని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో కురుస్తోన్న భారీ వర్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాజా పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## '31 సార్లు పోలవరాన్ని సందర్శించి.. 72 శాతం పనులు పూర్తి చేశా'

- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- అధికారులతో కలిసి ప్రాజెక్ట్ సందర్శన

**టీ మీడియా, జూన్ 17,పోలవరం :**





ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. డాయఫ్రం వాల్ ను గత ప్రభుత్వం కాపాడలేక పోయిందన్నారు. పోలవరాన్ని సంక్లిష్టంగా మార్చారన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏజెన్సీలను మార్చేశారన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం పై దృష్టి పెట్టారు సీఎం చంద్రబాబు. అందులో భాగంగా జూన్ 17 సోమవారంను పోలవారంగా మార్చారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో పోలవరం చేరుకున్న సీఎం చంద్రబాబు.. ప్రాజెక్టుపై ఏరియల్ సర్వే నిర్వహించారు. అధికారులతో కలిసి ప్రాజెక్ట్‌ను సందర్శించిన చంద్రబాబు.. అనేక అంశాలపై వివరాలు సేకరించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్పిల్ వే, కాఫర్ డ్యాంలు, డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించారు. పూర్తి వివరాలు తెలుసుకున్నాక పోలవరం ప్రాజెక్టుపై తొలి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. గతంలో పోలవరం సందర్శనకు వస్తామంటే అడ్డుకున్నారన్నారు. ప్రాజెక్టును నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు నిర్వీర్యమైపోయిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఏడు ముంపు మండలాలను కలిపాం కాబట్టే పోలవరం ప్రాజెక్టు కట్టగలిగామన్నారు. 2014లో ఏపీకి తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేకంటే ముందే ఏడు మండలాలను కలపాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 31సార్లు పోలవరాన్ని సందర్శించానన్నారు. తాను పడ్డ కష్టాన్ని గత ప్రభుత్వం బూడిదలో పోసిందని ఆరోపించారు.

తమ ప్రభుత్వ హయాంలో 2019 నాటికి

మిగతా 2 లో

## జి7 ప్రకటనను ఖండించిన చైనా



**టీ మీడియా, జూన్ 17,బీజింగ్ :**

రష్యాకు ఆయుధాలు సరఫరాను నిలిపివేయాలంటూ జి7 నేతల హెచ్చరికలను చైనా తీవ్రంగా ఖండించింది. ఆ సదస్సు ప్రకటన పూర్తిగా అహంకారం, పక్షపాతం, అబద్దాలతో నిండి వుందని పేర్కొంది. ఈ ప్రకటన చైనాను అప్రతిష్ట పాలు చేస్తోందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. వాస్తవ ఆధారం లేని, చట్టబద్ధత లేని, నైతిక సమర్థత లేని గతంలో పేర్కొన్న అంశాలనే మరోసారి ప్రస్తావించారని అన్నారు. జి7 అంతర్జాతీయ కమ్యూనిటీకి ప్రాతినిథ్యం వహించడం లేదని, అమెరికా, పశ్చిమ ఆధిపత్యాన్ని రక్షించుకోవడానికి ఓ రాజకీయ పరికంగా మారిందని విమర్శించారు. ఆర్థిక చట్టాలు, వాస్తవ లక్ష్యాలను పూర్తిగా పక్కదారి పట్టించిందని అన్నారు. రక్షణ వాదం కోసం సాకులు సృష్టిస్తోందని, అంతర్జాతీయ గ్రీన్ మరియు తక్కు కార్బన్ ఉద్గారాలు, పర్యావరణ మార్పులకు సహకారం అందించే యత్నాలను బలహీన పరుస్తోందని మండిపడ్డారు. గతవారం ఇటలీలోని అపులియాలో సమావేశమైన జి7 నేతలు ..చైనాతో వాణిజ్య సంబంధాలు, అలాగే ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంపై చర్చలు జరిపారు. సమ్మిట్ ముగింపు సందర్భంగా చైనాపై విమర్శలు గుప్పిస్తూ ఓ ప్రకటనను విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## రాయ్‌బరేలి'కే రాహుల్‌గాంధీ..

- వాయనాడ్'లో పోటీకి ప్రియాంకాగాంధీ

**టీ మీడియా, జూన్ 17, ఢిల్లీ :**



కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్‌గాంధీ కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానాన్ని వదులుకోనున్నట్లు ప్రకటించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి ఎంపీగా కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. అయితే రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తున్న వాయనాడ్ నుంచి ఆయన సోదరి ప్రియాంకాగాంధీ బరిలో దిగనున్నారు. ఆమె తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఆ పార్టీ అగ్రనేతలు సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఎంపీ రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, మరో ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే ఇటీవల రాహుల్‌గాంధీ గెలిచిన రెండు ఎంపీ స్థానాల్లో దేన్ని వదులుకోవాలనే విషయంలో నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఆ నిర్ణయాన్ని మీడియాకు ప్రకటించారు. తాను వాయ నాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేసి, రాయ్ బరేలీ ఎంపీగా కొనసాగాలని నిర్ణయించు కున్నట్లు రాహుల్‌గాంధీ చెప్పారు. వాయనాడ్ స్థానాన్ని వదులుకున్నప్పటికీ అక్కడి ప్రజలతో తన అనుబం ధం కొనసాగుతుందని చెప్పారు. రాయ్‌బరేలీ, వాయనాడ్‌లలో ఏ స్థానాన్ని వదులుకోవాలనే విషయాన్ని తేల్చుకోవడానికి తాను చాలా కష్టపడాల్సి వచ్చిందని అన్నారు.

# అన్నాడీఎంకేపై కన్నేసిన చిన్నమ్మ..!

- తమిళనాట పొలిటికల్ కిరికిరి..

**టీ మీడియా, జూన్ 17,తమిళనాడు :**
తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్నాడీఎంకే తో పాటు.. బీజేపీ కూడా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో డీఎంకేకి పోటీ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం జయలలిత సహచరిణి శశికళ మళ్లీ పొలిటికల్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళనాడుకు నేనున్నానంటున్నారు. తన పని అయిపోలేదని.. ఇంకా పోరాడే సత్తా ఉందని చెబుతున్నారు శశికళ. 2026లో తమిళనాడులో అమ్మ పాలనను తీసుకొస్తానంటున్నారు. త్వరలోనే ప్రజల్లోకి వచ్చి పర్యటిస్తానని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు.ప్రస్తుతం శశికళ అన్నాడీఎంకేలో లేకపోయినా.. ఆ పార్టీని రక్షించేది తాను మాత్రమే అంటున్నారు. డీఎంకే కోరల నుంచి తమిళనాడు ప్రజలను కాపాడాలంటే.. అన్నాడీఎంకే రావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు శశికళ. అసలు రాజకీయాలే వద్దనుకున్న శశికళ, అసలు శశికళే వద్దనుకున్న అన్నాడీఎంకే వర్గాల మనసు మారిందా..? మూడు ముక్కలైన రెండాకుల పార్టీ మళ్లీ ఒక్కటవుతుందా..? శశికళ అందుకు సిద్ధంగా ఉన్నారా? అంటే అవుననే వాదన బలంగా వినిపిస్తోంది. అందుకు అనేక కారణాలు కళ్లముందు కనబడుతున్నాయి. జయలలిత మరణం తర్వాత శశికళ సారథ్యంలో



ఎడపాడి పలనీ స్వామి సిఎం అయ్యారు.. శశికళ జైలుకి వెళ్లాక సీన్ మారింది. పలనీ ప్లేట్ మార్చారు. శశికళను పార్టీ చీఫ్ పదవి నుంచి, పార్టీ నుంచి తొలగించారు. ఆ తర్వాత పరిణామాల్లో మాజీ సీఎంలు ఓ పన్నీర్ సెల్వం, పలనీ స్వామి రెండుగా విడిపోయారు. శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం ని స్థాపించారు. అంటే అన్నాడీఎంకే ఓటు బ్యాంకు మూడుగా చీలిపోయింది. కొందరు అన్నాడీఎంకే మాజీ ఎంపీలు బీజేపీ గూటికి కారడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి డ్యామేజ్ మరింత పెరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి రాగా.. అన్నాడిఎంకే 64 స్థానాలకు పరిమితం అయ్యింది. తాజా లోకసభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలోని 40 కి 40 స్థానాల్లో డీఎంకే కూటమి విజయం సాధించింది. డీఎంకే పట్ల వ్యతిరేకత ఉన్నా అన్నాడిఎంకె ఓటు బ్యాంకు మూడుగా చీలడంతో డీఎంకే కూటమికి కలిసొచ్చింది. అందుకే అన్నాడీఎంకే మళ్ళీ అధికారంలోకి రావాలంటే మూడు ముక్కలైన పార్టీ అంతా ఏకతాటిపైకి రాక తప్పదు అంటోంది చిన్నమ్మ. అన్నాడిఎంకెలో కూడా కీలక నేతలు అందుకు సమ్మతిస్తున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఏపీఎస్, ఓపిఎస్ కూడా ఇందుకు సిద్ధం కావాలని, లేదంటే డీఎంకేని కొట్టడం సాధ్యం కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే అన్నాడీఎంకేపై శశికళ నీడకూడా పడకూడదని కోరుకునే సీనియర్ నేతలు అన్నాడీఎంకేలో చాలా మందే ఉన్నారు. అన్నాడీఎంకే శశికళ చేతికి వెళితే ఇక తమ రాజకీయ భవితవ్యం ముగిసిపోయినట్లేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నాడీఎంకేను తన ఆధీనంలోకి తీసుకోవడం శశికళకు అంత ఈజీ పనికాదు.అటు నటుడు విజయ్ కూడా తమిళగ వెట్రి కళగం స్థాపించి 2026 ఎన్నికల టార్గెట్ గా ప్రజల్లోకి వస్తున్నారు.. ఈ నేపథ్యంలో శశికళ అడుగులు ముందుకు వేస్తున్నారు.. శశికళ ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో చూడాల్సివుంది.

## అనుమతులు లేకుండానే రాతి క్వారీ క్రషర్ నిర్మాణాలు

**టీ మీడియా, జూన్ 17,వేపాడ (విజయనగరం) :**
ఎన్ఓసి ధ్రువీకరణ పత్రం లేకుండానే రాతి క్వారీ క్రషర్ నిర్మాణం జరుగుతన్న వైనం వెలుగుచూసింది. వేపాడ మండలం వీలుపర్తి పంచాయతీ పరిధిలో ఉన్న దుంగాడ లో రెవెన్యూ లో సర్వే నెంబరు 48లో రాతి క్వారీ క్రషర్ యాజమాన్యం



పంచాయతీ నుండి ఎన్ఓసి ఆమోద పత్రము లేకుండానే పనులు జరిగిస్తోంది. ప్రభుత్వానికి, పంచాయతీకి వచ్చే ఆదాయానికి గండి కొడుతూ రాతి క్రషర్ నిర్మాణం చేస్తుంది. దీనివల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని వారంతా ప్రమాదాల బారినపడతారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఎన్ఓసి ఆమోదముద్ర లేకుండా క్వారీ రాతి క్రషర్ పనిచేయిస్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దుంగాడ రెవెన్యూ పరిధిలో మరి కొన్ని ప్రాంతాల్లో కూడా రాతి క్రషర్ పనులు జరుగుతున్నాయి. వాటికి కూడా ఎన్ఓసి ఆమోదపత్రములు ఉన్నాయో లేవో పరిశీలన చేయాలని పరిసర ప్రాంత వ్యవసాయదారులు కోరుతున్నారు.

**పంచాయతీపరంగా ఏ అనుమతి ఇవ్వలేదు : పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి**
దీనిపై వీలుపర్తి. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి వివరణ ఇస్తూ విధుల్లో చేరి సుమారు పది నెలలు కావస్తున్నదన్నారు. ఇంతవరకు తన వద్దకు ఈ మధ్యకాలంలో దుంగాడ రెవెన్యూ పరిధిలో రాతి క్రషర్ నిర్మాణము పొందడానికి ఏ విధమైన అనుమతులు పంచాయతీపరంగా తాను ఇవ్వలేదని స్పష్టం చేశారు.

## 31 సార్లు పోలవరాన్ని సందర్శించి.. 72 శాతం పనులు పూర్తి చేశా'

(మొదటిపేజీ తరువాయి...)
పోలవరం పనులను 72శాతం వరకు పూర్తి చేశామన్నారు. గత పాలకులు పోలవరం విషయంలో క్షమించరాని తప్పు చేశారన్నారు.రాష్ట్రంలో కరువు ఉండకూడదని పోలవరం ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్ళామన్నారు సీఎం చంద్రబాబు. 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు ప్రారంభించిన సమయంలోనే అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దాంతో కాంట్రాక్టర్లు క్యాన్సిల్ చేయడంతో ప్రాజెక్ట్ అటకెక్కిందని గతాన్ని గుర్తు చేశారు. భూ సేకరణకు, కుడి.. ఎడమ కాలవల నిర్మాణాల విషయాల్లో కోర్టులకు వెళ్లడం వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. 1940 లోనే బ్రిటిష్ వారు ఈ ప్రాజెక్టును కన్సీవ్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్ర, కోస్తాతో పాటు రాయలసీమకు కూడా గోదావరి నీళ్లు వాడుకోవచ్చన్నారు. పోలవరంలో మేజర్?గా చూసుకుంటే గోదావరి డైవర్ట్ చేసి స్పిల్ వే ద్వారా నీటిని విడుదల చేస్తున్నామన్నారు. దీని ద్వారా 99 శాతం వాటర్?ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. తాము అధికారం కోల్పోయాక వైసీపీ ప్రభుత్వంలో గోదావరికి వరదలు వచ్చాయి. దీని ప్రభావంతో డయాఫ్రమ్ వాల్ 35% దెబ్బతిందని చెప్పారు. రూ 446 కోట్లతో అప్పట్లో డయాఫ్రం వాల్?ను నిర్మించామన్నారు. అలాంటి డయాఫ్రమ్ వాల్?ను కాపాడకుండా గత పాలకులు ఇష్టానుసారంగా ప్రాజెక్టుతో ఆడుకున్నారని విమర్శించారు. ఇప్పుడు డయాఫ్రం వాల్ రిపేరుకు రూ. 447 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. అంత ఖర్చు చేసి రిపేర్ చేసినా ఇబ్బంది తలెత్తదనే పరిస్థితి కనిపించడంలేదన్నారు. తిరిగి మొత్తం డయాఫ్రం వాల్ పునఃర్నిర్మించాలంటే రూ. 990 కోట్లు ఖర్చు అవుతుందని వెల్లడించారు.

# రిమాండ్ ఖైదీ హైడ్రామా..

- యాక్టింగ్‌తో కంగుతిన్న జైలు అధికారులు

**టీ మీడియా, జూన్ 17, ఆదిలాబాద్ :**
భర్త దారుణ హత్య కేసులో ఏ 1 నిందితురాలుగా జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ నిందుతురాలు జైలు నుండి బయటపడేందుకు సూపర్ క్వీన్ యాక్టింగ్ ప్రదర్శించింది. ఆత్మహత్య చేసుకున్నాని.. ప్రాణాలు పోతున్నాయంటూ గొంతు పట్టుకుని కేకలు వేసింది. నిజమేనని నమ్మిన జిల్లా జైలు సిబ్బంది నిందితురాలి ప్రాణాలు కాపాడేందుకు హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నిందితురాలు ఆరోగ్యంగానే ఉందని ఎలాంటి ప్రమాదం లేదని తేల్చడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మహత్య యత్నం అంతా ఉత్తిదే అని గుర్తించిన జైలు సిబ్బంది నిందితురాలిని తిరిగి జైలుకు తరలించారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా జైల్?లో చోటు చేసుకుంది.జూన్ 12న ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జుని, లోకారి శివారు అటవీ ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజేందర్ దారుణ హత్యకు గురయ్యాడు. 24 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు.. గజేందర్ హత్యకు కర్త, కర్మ, క్రియ భార్య విజయలక్ష్మి అని తేల్చారు. ప్రియుడి మాయలో పడి.. ఆరు లక్షల సుపారీ ఇచ్చి మరి భర్తను దారుణంగా హత్య చేయించిందని గుర్తించి అరెస్ట్ చేశారు పోలీసులు. ఈనెల 15న అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో రెండు రోజులు రిమాండ్ ఖైదీగా గడిపిన విజయలక్ష్మి సూపర్ యాక్టింగ్?తో జిల్లా జైలు సిబ్బందిని బోల్తా కొట్టించే ప్రయత్నం చేసింది. జైలులో హైడ్రామా క్రియేట్ చేసి కడుపులో విపరీతమైన నొప్పి ఉందని.. అరెస్ట్ సమయంలో ఉట్నూర్ డీఎస్పీ కార్యాలయంలో బ్లేడ్ ముక్కలు మింగానని ఆదిలాబాద్ జిల్లా సూపరింటెండెంట్?కు గోడు వెళ్లబోసుకుంది. రిమాండ్ ఖైదీ కావడం అందులోను మహిళ కావడంతో నిజమే అని నమ్మిన జైలు సిబ్బంది.. తనను కాపాడేందుకు హుటాహుటిన రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎండోస్కోపీ నిర్వహించి ఎలాంటి ప్రమాదకర పదార్థం మింగలేదని.. బ్లేడ్ ముక్కలు లాంటివి ఏం లేవని తేల్చారు. రెండు గంటలు అబ్జర్వేషన్?లో పెట్టిన వైద్యులు నిందితురాలి ఆరోగ్యం బాగానే ఉందని తేల్చారు.




దీంతో ఊపిరి పీల్చుకున్న జిల్లా జైలు సిబ్బంది తిరిగి భద్రత నడుమ నిందితురాలు విజయలక్ష్మిని జిల్లా జైలుకు తరలించారు. విజయలక్ష్మి సూపర్ క్వీన్ యాక్టింగ్?ను చూసిన జిల్లా జైలు సిబ్బంది ముక్కు మీద వేలాసుకున్నారు. భర్తను అత్యంత కిరాతకంగా హత్య చేయించిన నిందితురాలిని కూడా నమ్మాల్సిన పరిస్థితి ఏర్పాడిందంటూ వాపోయారు.

## భక్తుల రద్దీతో కళకళలాడిన మహానంది పుణ్యక్షేత్రం

**టీ మీడియా, జూన్ 17, మహానంది:**
మహానంది క్షేత్రంలో ఆది, సోమవారాలు సెలవు దినాలు కావడంతో భక్తుల రద్దీతో కళ కళలాడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక , మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు.



భక్తిశ్రద్ధలతో కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు బారులు తీరారు.అనంతరం వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించి, పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం, నిర్విరామంగా కొనసాగింది.

## పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లెల

**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఐదో వార్డుకి చెందిన కొమ్మ రాములు మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి తెలుసుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం



జరిగింది. చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరే రాములు, బి కృష్ణ, కిరణ్ కుమార్, పరశురాము, మెంటపల్లి రాములు, దాసరాజుల భాస్కర్ ,జానకి రాముడు, దివాకర్, వెంకటేశ్వర రెడ్డి, ఎల్లయ్య,గడ్డం వినోద్,అక్షయ్, నరసింహ,దిలీప్,రాము,సందీప్,విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ వేడుకలు

**టీ మీడియా,17,వెల్గటూర్ :**
త్యాగానికీ,మానవసేవకు ప్రతీకైన బక్రీద్ ఈద్-ఉల్-అదా పండుగను ముస్లిం సోదరులు ఎండపల్లి, వెల్గటూర్ ఉమ్మడి మండలాలల్లో ఘనంగా నిర్వహించారు. పర్వదినం పురస్కరించుకుని ముస్లీం సోదరులు మండల వ్యాప్తంగా ఈద్గాల వద్ద ఘనంగా సాముహిక ప్రార్థనలు నమాజ్ చేశారు. ఉమ్మడి మండలంలోని గుల్లకోట,శాఖపూర్,జగదేవ్ పేట, అంబారిపేట,గొడిషేలపేట, పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద ఇమామ్ చే దివ్య ఖురాన్ గ్రంధంను పఠనం చేయించి,మహ్మద్ ప్రవక్త బోధనాలే ఆదర్శంగా సర్వలోక శాంతి చేకురేలా సమైక్యతతో సన్మార్గంలో జీవనం కొనసాగాలని ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని,దాన ధర్మాలు,ఖుర్బానీ పంచి వేడుకలు జరుపుకున్నట్లు ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్,సదర్,ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, ఫకీరోద్దిన్,రఫీ,అనీఫ్,అల్లీ సాబ్, రహీం,అబ్దుల్లా,అలీం,అబ్బాస్, దస్తగిరి,అంకూస్,హఫీజ్,తాజ్, అప్సర్,ప్యార్ మియా,నజీర్, సాదుల్లా,ముస్తఫా,సాదిక్,హైదర్, నసీరోద్దిన్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలో ప్రార్థనలు చేసిన మంత్రి లోకేష్

**టీ మీడియా, జూన్ 17,మంగళగిరి (గుంటూరు) :**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని %ా% విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్ మంగళగిరి అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సోమవారం సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్ వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది. లోకేష్ మాట్లాడుతూ %ా% ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందన్నారు. ప్రవక్త ఇబ్రహీం మహౌన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని అన్నారు. ప్రజలు యువనేత దఅష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కఅషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి పట్టణ కార్యదర్శి షేక్ రియాజ్, ఎండి ఇబ్రహీం, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.



# సముద్రంలో చేపలవేటకు మత్స్యకారులు

### మొగదారమ్మకు ప్రత్యేక మొక్కులు..

**టీ మీడియా, జూన్ 17, నిజాంపట్నం:**
రెండు నెలల పాటు వేటకు మత్స్యకారులు విరామం ఇచ్చారు. సాగరంలోకి వెళ్లకుండానే జీవనాన్ని సాగించారు. చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేసే సమయంలో వేట సాగించడం వల్ల మత్స్య సంపద తగ్గిపోతుందన్న ఆలోచనతో మే, జూన్ నెలల్లో చేపల వేటకు ప్రభుత్వాలే విరామం ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే మత్స్యకారులు రెండు నెలల పాటు సంద్రంలోకి వెళ్లకుండా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహాకాలతో జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన విరామం అయిపోవడంతో మత్స్యకారులు సంద్రపైకి వెళ్లారు. సాంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని



పాటిస్తూ పెద్ద ఎత్తున ఈ రోజు తెల్లవారుజామున తమ కులదైవానికి ప్రత్యేక పూజలు చేశారు. నిజాంపట్నంలోని మొగదారమ్మ ఆలయానికి వచ్చిన జాలర్లు సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి బోటుకు బొట్లు పెట్టి నెల రోజుల పాటు సరిపడా చిల్లర సరుకులు, బియ్యం తీసుకొని వేటకు బయలు దేరారు. నిజాంపట్నం నుండి సంద్రలోకి వెళ్లే ద్వారాన్నే మొగ అంటారు. నిజాంపట్నంలో చేపట్టిన హర్బర్ పనుల్లో భాగంగా మొగ సామార్థ్యాన్ని పెంచారు. దీంతో సముద్రంలోకి వెళ్లడానికి వేట నుండి తిరిగి నిజాంపట్నంలోకి రావడానికి సులభంగా ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు. అందుకే తమ కులదైవంగా ఉన్న మొగదారమ్మనే కొలుస్తారు. ఆమెకు మ్రొక్కులు చెల్లించుకున్న తర్వాత వేట సాగిస్తారు. రెండు నెలలు పాటు వేట లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని ఇక నుండి తమకు ఆర్థిక ఇబ్బందులు ఉండవని చెప్పారు. దాదాపు 200 పెద్ద బోట్లు, ఆరు వందల వరకూ మర బోట్లలో ఈ రోజు జాలర్లు వేటకు వెళ్లారు. రానున్న రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు ధరి చేరకుండా మత్స్య సంపద అధికంగా దొరికేలా దీవించాలని మొగదారమ్మకు పూజలు చేసిన అనంతరం సాగరంలోకి వెళ్లారు.

# అమెజాన్‌లో పేరుతో గంజాయి అమ్మకం

- ఏపీ హెూం మంత్రి అనిత

**టీ మీడియా, జూన్ 17, విశాఖ:**
ఆంధ్రప్రదేశ్ హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత సంచలన కామెంట్ చేశారు. అమెజాన్?లో కర్రీ లీవ్స్ పేరుతో గుట్టుగా గంజాయి విక్రయిస్తున్నారని అరోపించారు. గంజాయి విక్రయంపై పోలీసు ఉన్నతాధికారి నుంచి తనకు సమాచారం అందిందన్నారు. తక్షణం వాటిని నియంత్రిస్తామని తెలిపారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. విశాఖలో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి గంజాయి సరఫరా నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏజెన్సీ జిల్లాల్లో గతంలో పనిచేసిన కొందరు సర్కిల్ ఇన్స్పెక్టర్?లను కూడా పిలిపించారు. విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చిన గంజాయిని అరికట్టేందుకు.. తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ఆమె అధికారులు కోరారు. గంజాయిపై ఉక్కు పాదం



మోపుతానని అందుకు అందరి సహకారం కావాలని కోరారు. ముఖ్యంగా విశాఖలో చాలా ప్రాంతాల్లో చీకటి పెడితే చాలు యువకులు గంజాయి తాగుతూ ఆ మత్తులో విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. గాంజా వ్యాపారం చేయాలనుకున్న వాళ్ళు నేటి నుంచి ఆలోచనలు విరమించుకోండని హెచ్చరించారు.




# బక్రీద్ శాంతికి త్యాగానికి విశ్వాసానికి ప్రతీక

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**
బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి . బక్రీద్ పండుగ శాంతికి,త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. గోపాల్పేట రోడ్డు ఈద్గా దగ్గర పాల్గొని ముస్లిం సోదరులకు ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ అన్నది త్యాగం,విశ్వాసం, ప్రేమకు ప్రతీక. ఈ పండుగను ముస్లిం సోదరులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే రాములు, శంకర్ ప్రసాద్,నందిమాల యాదయ్య బి కృష్ణ, కమ్మర్ మియా, అక్తర్,అనీష్, రాగి వేణు పెంటన్న యాదవ్, పరశురాం, దివాకర్ యాదవ్,బాబా, అబ్దుల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మెంటం పల్లి రాములు, ప్రవీణ్ రెడ్డి, జానకి రాముడు,ఎల్లయ్య,జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, అక్షయ్ నరసింహ,దిలీప్ రాము, ఆసిఫ్, సందీప్, చరణ్, విజయ్,శివ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**
బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి, కరుణకు, భక్తికి, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. మహ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం,కరుణ ఐక్యత అలవర్చుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్, గంధం.పరంజ్యోతి, జాత్రు నాయక్,వేణుగోపాల్, సూర్యావంశం.గిరి, నీలస్వామి,యుగంధర్ రెడ్డి,చిట్యాల.రాము,తోట.శ్రీను ఉన్నారు.

# జగన్ ఇంటి వద్ద భారీగా ప్రైవేట్ సెక్యూరిటీ

**టీ మీడియా, జూన్ 17, తాడేపల్లి :**
ఏపీ మాజీ సీఎం జగన్ ఇంటి దగ్గర ఆంక్షలు ఎత్తేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. తాడేపల్లిలోని తన ఇంటినే సీఎం క్యాంప్ ఆఫీస్‌గా ఉపయోగించుకోవడంతో ఇక్కడ మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ప్రభుత్వం మారడం.. ఎన్డీఏ సర్కార్ ఏర్పడటంతో.. తాడేపల్లి జగన్ ఇంటి దగ్గర ఆంక్షలు ఎత్తేశారు. దీంతో.. వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. ఇన్నిరోజులు ఆంక్షలు ఉండటంతో.. ఇబ్బందులు పడ్డామని చెబుతున్నారు స్థానిక ప్రజలు. ప్రభుత్వం, పోలీసులు ఆంక్షలు సడలించడటంతో.. జగన్ ఇంటి ముందు నుంచే ప్రయాణాలు సాగిస్తున్నారు. 2019 నుంచి మొన్నటివరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. తాడేపల్లి నుంచి అన్ని కార్యక్రమాలు సాగించారు. పార్టీ పరంగా రివ్యూలు, కీలక నిర్ణయాలు ఇక్కడి నుంచే తీసుకున్నారు వైసీపీ అధినేత జగన్. ఎన్నికల వ్యూహాలు కూడా ఇదే ఇంటి నుంచి రచించారు. కానీ.. ఎన్నికల్లో ఘోరంగా ఓడటం, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో.. జగన్ ఇంటి దగ్గర భద్రతను భారీగా తగ్గించారు. సాధారణ సెక్యూరిటీని మాత్రమే ఉంచారు.ప్రభుత్వం భద్రతను తగ్గించడం, ఆంక్షలు సండలించడటంతో.. ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు మాజీ సీఎం జగన్. మాజీమంత్రులు, వైసీపీ నాయకులు, కార్యాలయాల మీద దాడులు జరుగుతుండటంతో.. తాడేపల్లి నివాసం, క్యాంప్ ఆఫీస్ దగ్గర 30మంది సెక్యూరిటీని నియమించారు. జగన్ ఇంటి ముందు కొంతమంది, ఇంటి లోపల మరికొంతమంది సెక్యూరిటీగా ఉంటారు. 30 మంది ప్రైవేట్ సెక్యూరిటీని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే.. జగన్ ఇంట్లోకి పంపారు. వీరంతా ప్రతిరోజు జగన్ ఇంటి దగ్గర కాపలాగా ఉండనున్నారు.ఇక తమ అధినేత ఇంటి దగ్గర ఆంక్షలు తొలగిపోవడంతో.. వైసీపీ నేతలు, కార్యకర్తలు కూడా తాడేపల్లి నివాసానికి భారీగా వస్తున్నారు. సెల్ఫీలు తీసుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొందరు పార్టీ ముఖ్యనేతలు తప్ప.. ఎవ్వరికీ నేరుగా ఎంట్రీ ఉండేది కాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులు అంతా అపాయింట్‌మెంట్ ఉంటేనే ఇక్కడికి రావాల్సి ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. మరోవైపు మాజీ సీఎం ఇంటి దగ్గర భద్రతను తొలగించడం కరెక్ట్ కాదంటున్నారు వైసీపీ నాయకులు.



# ఘోర రైలు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి...)
మోదీ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదని ఆరోపించారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ తర్వాత అత్యంత వేగవంతమైన రైలు దురంతో ఎక్స్‌ప్రెస్ ఎక్కడ అని ఆమె ప్రశ్నించారు. రైల్వే శాఖ పట్ల సరైన శ్రద్ధ కనబరచాల్సిన అవసరం ఉందని అన్నారు.

## రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

సోమవారం ఉదయం పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో రైలు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. అక్కడ సహాయక చర్యల్లో ఉన్న అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలం అంతటా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెస్క్యూ ఆపరేషన్ ముగిసిందని చెప్పారు. రైళ్ల రాకపోకల కోసం ట్రాక్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రమాదం జరిగిన మార్గం చాలా ప్రధానమైన మార్గమని, దాంతో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ప్రతిపక్షాలు ఈ ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్నాయని, రాజకీయాలు చేయడానికి ఇది సమయం కాదని అన్నారు. అనంతరం ఆయన సిలిగురిలోని నార్త్ బెంగాల్ మెడికల్ కాలేజీకి వెళ్లి బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



## కానిస్టేబుల్ కు రేవంత్ అభినందనలు

**టీ మీడియా, జూన్ 17,హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌ను ప్రశంసించారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్‌కు వెళ్తున్న ఓ యువతిని కరెక్ట్ సమయంలో పరీక్షా కేంద్రానికి తరలించినందుకు సీఎం రేవంత్.. సురేష్‌ను అభినందించారు.ఈ మేరకు ట్విట్టర్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి.. వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా.. సాటి మనిషికి సాయం చేయడం తన బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌కు అభినందనలు.. సురేష్ సహకారంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకున్న సోదరి యూపీఎస్సీ పరీక్షలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.. ఆల్ ది బెస్ట్ అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.



# త్యాగనికి ప్రతీక బక్రీద్

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**టీ మీడియా, జూన్ 17, మహానంది:**
మహానంది మండలంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.గ్రామాల్లో ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మసీదులలో ముఫ్తీ సాబ్, ఆఫీజ్ ల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి, పేదలకు దాన, ధర్మాలు చేయాలని, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం, కృషి చేయాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెబుతుందన్నారు.త్యాగనికి బక్రీద్ పండుగ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదరులందరూ, భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనాలూ చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.

# మణిపూర్‌లో భద్రతా పరిస్థితిపై హోంమంత్రి అమిత్‌షా సమీక్షా

**టీ మీడియా, జూన్ 17, ఢిల్లీ :**



మణిపూర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం మధ్యాహ్నం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని హోంశాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశానికి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితి, ఈ పరిస్థితిని ఇంకా మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ దేకా, ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే, కాబోయే ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది, మణిపూర్ భద్రతా సలహారు కుల్దీప్ సింగ్, మణిపూర్ చీఫ్ సెక్రెటరీ వినీత్ జోషి, మణిపూర్ డీజీపీ రాజీవ్ సింగ్, అస్సాం రైఫిల్స్ డీజీ ప్రదీప్ చంద్రన్ నాయర్ ఈ సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు. ఆదివారం జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై, అమర్‌నాథ్ యాత్రపై కూడా అమిత్ షా ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా హాజరయ్యారు.

## వైసిపికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాజీనామా

**టీ మీడియా, జూన్ 17, అమరావతి :**
వైసిపి కి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొంటూ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు తన రాజీనామా లేఖను పంపారు. ఉమ్మడి ప్రకాశంలోని అద్దంకి, ఒంగోలు, మార్కాపురం స్థానాల్లో ఏదోఒక సీటు నుంచి పోటీ చేయాలని పార్టీ చేసిన ప్రతిపాదనలను ఆయన తిరస్కరించారు. పార్టీ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



## రీల్స్ రూపొందించడంలో బిజీ : రైల్వే మంత్రిపై మండిపడిన ఖర్గే

**టీ మీడియా, జూన్ 17, న్యూఢిల్లీ :**
రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ రీల్స్ రూపొందించడంలో బిజీగా ఉన్నారని, ప్రజా భద్రతపై చర్చించేందుకు ఆయనకు సమయం లేదని కాంగ్రెస్ ధ్వజమెత్తింది. సోమవారం ఉదయం బెంగాల్‌లోని సిలిగురిలో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ ఢకొట్టిన ఘటనలో రైల్వే ఉద్యోగులు సహా 15 మంది మరణించగా, 60 మందికి గాయాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.ప్రధాని మోడీ ప్రభుత్వం రైల్వే శాఖను కెమెరాలతో చిత్రీకరిస్తూ స్వీయ ప్రచారానికి వేదికగా మార్చిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. గడిచిన పదేళ్లలో మోడీ ప్రభుత్వం రైల్వే మంత్రిత్వ శాఖను పూర్తిగా దుర్వినియోగం చేసిందని అన్నారు. తప్పు చేయవద్దని %-% ప్రశ్నలు సంధిస్తూ.. భారతీయ రైల్వేలను నేరపూరితంగా వదిలివేసినందుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలకు ఖర్గే సూచించారు.



## కిషన్ రెడ్డికి కీలక బాధ్యతలు

**టీ మీడియా, జూన్ 17, హైదరాబాద్:**
త్వరలో ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలు జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝూర?ండ్‌లకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. దీనిలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించింది. అలాగే హరియాణాకు ఇన్‌ఛార్జ్‌లుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్‌లను నియమించింది. మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌కు అప్పగించడం జరిగింది. ఇక శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిస్వశర్మను ఝూర?ండ్ ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.



## గల్ఫ్ పంపిస్తానని నకిలీ ఏజెంట్ మోసం ..

- ఇంటి ముందు బాధితుల నిరసన..

**టీ మీడియా, జూన్ 17,కొనరావుపేట:**
గల్ఫ్ దేశానికి పంపిస్తానని డబ్బులు తీసుకొనిమోసం చేశాడని బాధితులు కుటుంబ సమేతంగా నకిలీ ఏజెంట్ ఇంటిముందు బైఠాయించిన సంఘటన మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చెలిమెల ఆలియాస్ చందనగిరి తిరుపతి అనే వ్యక్తి యూరప్ దేశానికి పంపిస్తానని, తమ వద్ద పది లక్షల రూపాయలు తీసుకొని దుబాయ్ వెళ్ళాడని మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వెంగలి దేవయ్య, తాళ్లపల్లి రాజు, వెంగలి నవీన్, ఉరడి రాములు, కొలనూరుకు చెందిన బత్తిని రమేష్, నిజామాబాద్ గ్రామానికి చెందిన ఊరడి మధు, పిట్టల రవి అనే వ్యక్తుల వద్ద రూ.10 లక్షలు తీసుకొని 5 నెలల లోపు యూరప్ దేశానికి పంపిస్తానని అని అన్నాడని తెలిపారు. అయితే ఎవరికి చెప్పకుండానే దుబాయ్ దేశానికి వెళ్ళాడు. ఏడాదిన్నర కావస్తున్నా.. ఇంతవరకు పంపించలేదని, తమ డబ్బులు తమకు వాపస్ ఇవ్వాలని నకిలీ ఏజెంట్ ఇంటిముందు బాధితులు కుటుంబ సమేతంగా నిరసన వ్యక్తం చేశారు.





## కేంద్రం నుంచి రైతు సాయం నిధులు విడుదల

**టీ మీడియా, జూన్ 17,ఢిల్లీ:**
రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం 2018లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల విషయంలో రైతులకు ఆర్థిక సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అర్హులైన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ. 2,000 చొప్పున ఏడాదికి రూ.6,000 మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తోంది. ఈ పథకం ద్వారా సుమారు 9.3 కోట్ల మంది రైతులకు లబ్ది పొందుతున్నారు. ఇక ముచ్చటగా మూడవసారి ఏర్పడిన నరేంద్ర మోదీ నూతన సర్కార్ 17వ విడత సాయాన్ని ఇటీవలే విడుదల చేసింది. సుమారు రూ.20,000 కోట్లు మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కొత్త ప్రభుత్వంలో మొదటి సంతకంగా విడుదల చేశారు. అయితే ఈ డబ్బులు ఖాతాల్లో పడ్డాయో లేదో ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవచ్చు.



## రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా కేఆర్ సురేశ్‌రెడ్డి

**టీ మీడియా, జూన్ 17, హైదరాబాద్:**
రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ప్రస్తుతం ఫ్లోర్‌లీడర్‌గా కే కేశవరావు కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ, లోక్‌సభ సెక్రెటరీ జనరల్స్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు విడివిడిగా లేఖ రాశారు. మొన్నటి వరకు ఫ్లోర్ లీడర్‌గా కొనసాగిన కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

## రైలు కిందపడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

**టీ మీడియా, జూన్ 17, కర్నూలు :**
జిల్లా ఆదోని%ా% రైలు కిందపడి మోహన్ బాబు బీటెక్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న ఈశ్వర్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదోని, నగరూరు రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని మండల పరిధిలోని పెసలపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తన కుటుంబంతో ఆదోని పట్టణ పరిధిలోని మంజునాథ్ ఎస్టేట్లో నివాసం ఉంటున్నాడు అయితే జీవితం పై విరక్తి కలిగి ఈశ్వర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు కాగా నిత్యం సెల్ఫోన్తో కాలయాపన చేస్తుండగా తండ్రి మందలించినందుకు ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.



## ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

**టీ మీడియా, జూన్ 17,ఖరగ్‌పూర్ :**
ఐఐటి ఖరగ్‌పూర్ నాలుగో సంవత్సరం విద్యార్థిని హాస్టల్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. ఐఐటి ఖరగ్‌పూర్ వివరాల మేరకు %ా% కేరళకు చెందిన విద్యార్థిని దేవికా పిళ్లై (21) బయోటెక్నాలజీ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతుంది. ఆమె సరోజినీ నాయుడు హాస్టల్ హాల్ పైకప్పుకు ఉరివేసుకుని కనిపించింది. దీంతో హాస్టల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆపై వారు మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టం నిమిత్తం ఖరగ్‌పూర్ సబ్ డివిజనల్ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాత%ా% తాము మరిన్ని వివరాలను అందిస్తామని కాలేజీ యాజమాన్యం తెలిపింది. ఈ సంఘటన ఆత్మహత్యా.. కాదా.. అని తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

